# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9th HAPPY ANNIVERSARY — 9 సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 326 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 7 ఆగస్టు 2024 వెల : 5/-రూ॥

VOLUME : 10 ISSUE :326 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 7 AUGUST 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఇది రాజుగాడి అడ్డా...!

ఎపిసోడ్-1




### నాడు వానపాము... నేడు అనకొండ...

- నవరత్నాలదే (ఆ తొమ్మిది మందిదే) దందా అంతా..!
- తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో ప్రయివేటు దందా
- ఇక్కడ ప్రభుత్వ చలానాతో పాటు రాజుగాడి ట్యాక్స్ కట్టాల్సిందే..?
- ప్రభుత్వ ఉద్యోగులు కీలుబోమ్మలే.. అందరి లాగిన్ కీ లు రాజుగాడి చేతిలోనే..?

వివరాలు 2లో..

రాజు గాడి కథల చిట్టా ఎపిసోడ్ -2 లో.....

**ఎడిటర్, పెన్‌పవర్ తాడేపల్లిగూడెం ఆగష్టు 6:** తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో ప్రభుత్వ ఉద్యోగులు నలుగురు కాగా ప్రయివేటు వ్యక్తులు తొమ్మిది మంది ఉన్నారు. ఆఫీసులో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నా వారి పనితనం మాత్రం నామమాత్రమే. ఉదయం ఆఫీసుకు రావటం సాయంత్రం ఇంటికి వెళ్ళడం మినహా పని పైన వారికి సరియైన అవగాహన లేకపోవటం, ఇక్కడ అవగాహన లేకపోవడం అనే కంటే నేర్చుకోవాలనే తపన ఆ ప్రభుత్వ ఉద్యోగుల్లో లేకపోవడం అనే చెప్పుకోవాలి... అందు వల్ల వలన వారు చేసే పని మాత్రం శూన్యం. దానితో ఆఫీసులో ప్రవేటు వ్యక్తులదే హవా కొనసాగుతుంది. ఇదే అదునుగా ప్రయివేటు ధళారీ వ్యావస్థ చాలా కట్టుదిట్టంగా నడుస్తుంది. ఈ వ్యవస్థను ఇంత కట్టుదిట్టంగా నడిపిస్తున్నది మరెవరో కాదు మన రాజుగాడే మనోడే... అసలు ఈ రాజుగాడి కోసం తెలుసుకోవాలంటే ఓ 12 సంవత్సరాలు ముందు కెళ్దాం... తాడేపల్లిగూడెంలో అప్పటి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో పని చేసేందుకు ఓ ప్రయివేటు వ్యక్తిని నియమించుకున్నారు. రాజు గాడి గా జయిన్ అయిన ఆ రాజు నేడు ఆ సబ్ రిజిస్ట్రారు ఆఫీసులోనే రాజుగారు అనే స్థాయి కి పిలుపు వెల్లిందటే ఇక్కడ సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు..వ్యవస్థను ఈ రాజు ఎంతలా ఏమార్చుడంటే తానే సీనియర్ ప్రభుత్వ ఉద్యోగిగా అక్కడకొచ్చిన వారందరికీ సుపరిచితుడుగా గుసగుసలు వినిపిస్తున్నాయి...

## పవన్ స్వరంలో మార్పు



**విజయవాడ, పెన్ పవర్ ఆగస్టు 6:**నాయకుడు.. పాలకుడుగా మారితే స్వరంలో మార్పు వస్తుంది. వ్యవహార శైలిలో మార్పు వస్తుంది.ఈ విషయంలో పవన్ కళ్యాణ్ ఒక ఉదాహరణ.జనసేన అధినేతగా పవర్ ఫుల్ వాయిస్ వినిపించారు పవన్.అదే పవన్ డిప్యూటీ సీఎం గా మారారు. 50 రోజుల కిందట బాధ్యతలు చేపట్టారు. కానీ మునుపటిలా ఆ స్వరం వినిపించడం లేదు. మాటల వేడి కూడా తగ్గింది. సినీ రంగంలో అనతి కాలంలోనే ఎదిగారు పవన్.తనకంటూ ఒక మేనరిజం ఏర్పాటు చేసుకున్నారు.అందుకే సక్సెస్ అయ్యారు. సినిమాల సక్సెస్ తో పని లేకుండా.. తెలుగు పరిశ్రమలో అగ్రనటుడుగా వెలుగొందారు. పవర్ స్టార్ అన్న బిరుదు దక్కించుకున్నారు. జనసేన పార్టీ స్థాపించిన తర్వాత కూడా అదే పవర్ ను కొనసాగించారు.2014 నుంచి 2019 వరకు ఆయన ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకపోయినా..బలమైన రెండు ప్రాంతీయ పార్టీలకు దీటుగా తన రాజకీయాన్ని నడిపించారు.2019లో పోటీ చేశారు. తాను పోటీ చేసిన రెండు నియోజకవర్గాల్లో ఓడిపోయారు. కేవలం ఒకే ఒక స్థానంలో తన పార్టీ గెలిచింది. అయినా సరే 151 స్థానాలు దక్కించుకున్న వైసీపీకి గత ఐదేళ్లుగా చుక్కలు చూపించారు.ఆయన ప్రజల్లోకి వచ్చిన ప్రతిసారి అప్పటి మంత్రులు,వైసీపీ నేతలకు నిత్యం పనే. పవన్ విమర్శలకు ఎలా తిప్పి

వివరాలు 2లో..

## తమ్ముళ్లలో అసంతృప్తులు ..?




**నెల్లూరు, పెన్ పవర్ ఆగస్టు 6:** టీడిపిలో అసంతృప్తులు పెరుగుతున్నాయా? నేతల్లో ఒక రకమైన నిర్లిప్తత ప్రారంభమైందా? హై కమాండ్ పట్టించుకోకపోవడంతో కొంతమంది నేతలు బాధతో ఉన్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఈసారి ఎన్నడూ లేని విధంగా ఎన్నికల్లో చాలామందికి ఛాన్స్ దక్కలేదు. జనసేన, బిజెపితో పొత్తు మూలంగా.. దాదాపు ఒక 50 మంది నాయకులు చాన్స్ కోల్పోయారు. అందులో హేమహేమి నాయకులు కూడా ఉన్నారు. చివరి నిమిషంలో చంద్రబాబు పిలిచి మాట్లాడేసరికి చాలామంది సీట్లు త్యాగం చేశారు. అటువంటి వారికి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 50 రోజులు దాటుతోంది. కానీ ఇంతవరకు అలా ఎదురు చూస్తున్న వారికి పిలుపు

వివరాలు 11లో..

## జగన్ కు రాజ్యసభ సభ్యులు ఝలక్...



**విజయవాడ, పెన్ పవర్ ఆగస్టు 6:** అటు తెలంగాణలో కేసీఆర్, ఇటు ఏపీలో జగన్ అధికారం శాశ్వతమన్నట్లు వ్యవహరించారు. పాలనలో వన్ మాన్ షో చేసిన ఆ ఇద్దరికి తెలుగు ప్రజలు గట్టిగానే బుద్ధి చెప్పారు. ఆ ఎఫెక్ట్‌తో తెలంగాణలో బీఆర్ఎస్ ఖాళీ అయిపోతుంది. అదే సీన్ ఏపీలో వైసీపీ విషయంలో కూడా రిపీట్ అయ్యే పరిస్థితి కనిపిస్తుంది. వైసీపీకి ఆ పార్టీ

వివరాలు 11లో..

## బిల్లులా... కేసులా....

### అంతు పట్టని అంతరంగం



**విశాఖపట్టణం, పెన్ పవర్ ఆగస్టు 6:** జయసాయిరెడ్డి బిజెపిలో చేరతారా? ఆ పార్టీ సేఫ్ జోన్ అని భావిస్తున్నారా? కేసులకు భయపడుతున్నారా? అందుకే తరచూ కేంద్ర

వివరాలు 2లో..


## హైదరాబాద్ లోనే కొడాలి...



**విజయవాడ, పెన్ పవర్ ఆగస్టు 6:** మాజీ మంత్రి కొడాలి నాని ప్రస్తుత ప్రభుత్వానికి టార్గెట్ అని చెప్పాలి. ఎందుకంటే గత ఐదేళ్లు కొడాలి నాని టీడీపీ అగ్ర నేతలపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు వద్ద నుంచి లోకేష్ వరకూ ఎవరిని వదలకుండా ఆయన విమర్శలు చేసేవారు. వ్యక్తిగత దూషణలకు కూడా దిగేవారు. కొడాలి నాని అసెంబ్లీలోనూ, బయట కూడా టీడీపీ అధినాయకత్వంపై చేసిన విమర్శలతో అప్పట్లో కొంత వైసీపీకే ఇబ్బందికరంగా మారింది. అయినా ఆయన ఏనాడూ తన విమర్శల నుంచి బయటకు పోలేదు.

వివరాలు 2లో..

## కోట్ల కామ్ అయిపోయారే...



**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 6:** కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కుమారుడు. ప్రస్తుతం ఆయన ఒక ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. డోన్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. టీడీపీ లో చేరిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తన కుటుంబ గౌరవం, ప్రతిష్ట కోసమైనా తనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారు. డోన్ లో గెలిచి చంద్రబాబు మంత్రివర్గంలో చోటు దక్కుతుందని గట్టిగా భావించారు. కానీ ఆయనకు కొన్ని కారణాల రీత్యా చంద్రబాబు మంత్రివర్గంలో స్థానంల దక్కలేదు. దీంతో ఆయన సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. నిజానికి ఆయన అనుకున్నది వేరు. జరుగుతున్నది వేరు. దీంతో అసలు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి టీడీపీలో ఉన్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ప్రజలతో త్వరగా కలసిపోడన్న పేరున్నా ..

వివరాలు 2లో..

## పూర్తి స్థాయి జాతీయ పార్టీగా బీజేపీ...



**హైదరాబాద్, పెన్ పవర్ ఆగస్టు 6:** మన లోక్ సభ ఎన్నికల ఫలితాలు సమీక్షిస్తుంటే.. 303 సీట్ల నుంచి 240 కి పడిపోవడం వల్ల బీజేపీ పూర్తిగా దెబ్బతిన్నదన్న భావన మీడియాలో వస్తోంది. గత ఎన్నికల్లో బీజేపీకి కోలుకోలేని దెబ్బ తగిలిందా? అని విశ్లేషిద్దాం.. 63 సీట్లు కోల్పోయి.. ఓట్లు మాత్రం 0.7 శాతం మాత్రమే కోల్పోయింది.2019 తో పోల్చితే.. 2024లో 9 రాష్ట్రాల్లో ఓటింగ్ శాతం పెంచుకోగలిగింది..తెలంగాణ , ఏపీ, పంజాబ్, తమిళనాడు , ఒడిశాలో గణనీయంగా ఓట్ల శాతాన్ని బీజేపీ పెంచుకోగలిగింది. సీట్లు కొన్నింట్లో గెలవగలిగింది.. మిగతా వాటిల్లో కాదు.. ఏపీలో టీడీపీ, జనసేన వల్ల బీజేపీకి ఓట్లు వచ్చాయి. తెలంగాణలో స్వతంత్రంగా ఎదిగింది. ఒడిశాలో అయితే గవర్నమెంట్ ను ఫాం చేయడం విశేషం.ఆంధ్రాలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయించింది. తెలంగాణలో 35 శాతం సీట్లు సంపాదించింది. గతంలో 19.5 శాతం మాత్రమే కావడం గమనార్హం.నరేంద్ర మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ – ఎన్డీఏ 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించి.. కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఈసారి 400 కుపైగా సీట్లు సాధిస్తామని కూటమి నేతలు పదే పదే ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఇక

వివరాలు 2లో..

## పాదయాత్రకు సిద్ధమౌతున్న షర్మిళ



**విజయవాడ, పెన్ పవర్ ఆగస్టు 6:** వైఎస్ షర్మిల పాదయాత్ర చేస్తారా? రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసేందుకు సిద్ధపడ్డారా? ఇందుకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నారా? మూడు విడతల్లో చేపట్టనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పిసిసి అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె దూకుడుగా కొనసాగుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కంటే..

వివరాలు 2లో..

## ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల్లో భారత్ థర్డ్ పొజిషన్




**న్యూఢిల్లీ, పెన్ పవర్ ఆగస్టు 6:** ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం.. దేశంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టింది. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో అనేక రంగాలు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో తయారీ రంగంలో శక్తివంతంగా మార్చేందుకు కేంద్రంలోని నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోంది.. దీనికి తగినట్లుగా.. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద మేకిన్ ఇండియా నినాదాన్ని తీసుకువచ్చి.. దాని కోసం అన్ని రకాలుగా సహాయ సహకరాలను అందిస్తోంది.. ఈ చొరవకు తగినట్లు ఎలక్ట్రానిక్స్ స్వదేశీ ఉత్పత్తులు కూడా పెరిగాయి.. ఇంకా ఎగుమతి చేయడమే కాదు.. ప్రపంచంలో ఎలక్ట్రానిక్స్ వస్తువులు ఎగుమతి చేసే దేశాలలో భారత్ అగ్రస్థానంలో ఉండటం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది..ఇటీవల కాలంలో భారత్ లో ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తితో పాటు ఎగుమతి కూడా భారీగా పెరిగింది.. భారతదేశంలో ఐఫోన్ మ్యానుఫాక్చరింగ్ సైతం చేస్తుండటం.. ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీతో ప్రపంచ మార్కెట్‌లో భారీ డిమాండ్ నెలకొంది.. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వస్తువులు,

వివరాలు 2లో..

## సంపాదకీయం

# బంగ్లాదేశ్‌లో అల్లర్లు పాక్, ఐసిస్ పనేనా?

దేశంలో ప్రజా వ్యతిరేక చర్యలు ఏవైనా ప్రభుత్వాలు తీసుకుంటే ప్రజలు తిరగడతారనడానికి అతి పెద్ద ఉదాహరణ బంగ్లాదేశ్. రిజర్వేషన్లు ప్రధాని షేక్ హసీనా పదవకి? ఎసరు తెచ్చాయి. చివరకు ఆమె తన పదవికి రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లాల్సి వచ్చింది. ఇటీవల శ్రీలంకలో ఆర్థిక మాంద్యం కారణంగా ప్రజలు తిరగబడి ప్రధాని నివాసంలోకి చొరబడి అక్కడ బీభత్సం సృష్టించిన సంగతిని చూశాం. ఇప్పుడు తాజాగా బంగ్లాదేశ్ లోనూ షేక్ హసీనా నివాసం ఉండే భవనంలోకి ఆందోళనకారులు చొరబడి అందిన కాడికి వస్తువులను దోచుకెళ్లారు. సైన్యం ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. చివరకు బంగ్లాదేశ్ లో సైనిక పాలన విధించారు. 1971లో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారి కుటుంబీకులకు ప్రభుత్వం 30 శాతం రిజర్వేషన్లు కల్పించింది. కొన్నేళ్లుగా ఉద్యోగాలు లేక నిరాశలో ఉన్న యువత ఈ నిర్ణయంపై ఆందోళనలకు దిగింది. నిరసనలు హింసాత్మకంగా మారడంతో రిజర్వేషన్లను ఐదు శాతానికి తగ్గించాలని సుప్రీం ఆదేశించింది. 93 శాతం ప్రతిభ ఆధారంగా, రెండు శాతం మైనార్టీలు, దివ్యాంగులకు కేటాయించాలని తెలిపింది. అయితే పూర్తిగా రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆందో ళనకారుల డిమాండ్ గా వినిపిస్తుంది. ఇదే అతి పెద్ద ఆందోళనగా మారింది. ప్రభుత్వ అనుకూల, వ్యతిరేక వర్గాలుగా విడిపోయి ఘర్షణలకు దిగారు. బంగ్లాదేశ్ నుంచి పొరుగునే ఉన్న భారత్‌లోని త్రిపుర రాజధాని అగర్తలకు ప్రత్యేక మిలిటరీ హెలికాప్టర్‌లో హసీనా చేరుకున్నారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన షేక్ ముజిబుర్ రెహమాన్ కుమార్తె షేక్ హసీనా, ప్రపంచంలో అతి ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన మహిళగా పేరు పొందారు. బంగ్లాదేశ్ లో సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు తేవాలని ప్రభుత్వం నిర్ణయించడం ప్రస్తుత పరిస్థితికి దారి తీసింది. స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు 30 శాతం ఉద్యోగ కోటాను పునరుద్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో గత నెలలో నిరసనలు ప్రారంభమయ్యాయి. బంగ్లాదేశ్ జనాభా 17 కోట్లకు పైగా ఉన్నారు. అందులో దాదాపు 3 కోట్లకు పైగా యువకులు నిరుద్యోగులుగా ఉండగా, వారిలో కొందరు విద్యకు దూరం అయ్యారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు 30 శాతం రిజర్వేషన్ కోటాను ప్రభుత్వం కొట్టేయాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చారు. కోర్టు ఆదేశాలనే తాము శిరసావహిస్తామని షేక్ హసీనా స్పష్టం చేశారు. విద్యార్థుల డిమాండ్లను నెరవేర్చేందుకు హసీనా నిరాకరించడంతో పరిస్థితి బాగా తీవ్రం అయింది. అంతేకాక, 1971 సమయంలో బంగ్లాదేశ్ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వారి వారసులకు ఈ కోటా వర్తింపజేయడాన్ని వ్యతిరేకిస్తున్నవారు 'రజాకార్లు' అని పేర్కొంటూ షేక్ హసీనా వ్యాఖ్యలు చేశారు. దీంతో జూలై నెలలో ఢాకా యూనివర్సిటీలోని తమ హాస్టళ్లను వదిలేసి వేలాది మంది విద్యార్థులు నిరసన తెలిపారు. హసీనా వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోసినట్లు అయ్యాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా పౌరుల్లో అశాంతిని కలిగించింది. దీంతో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు సివిల్ సర్వీస్ ఉద్యోగాల విషయంలో వివాదాస్పద కోటా విధానాన్ని వెనక్కి తీసుకుంది. దాని పరిధిని తగ్గించింది కానీ పూర్తిగా రద్దు చేయలేదు. దేశ వ్యాప్తంగా నిరసనల్లో పాల్గొంటున్న వారు విద్యార్థులు కారని, వారంతా ఉగ్రవాదులు అని ప్రధాని షేక్ హసీనా కొన్ని మాటలు అన్నారు. వారిని అణచివేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. దీంతో నిరసన కారులు మరింత రెచ్చిపోయారు. వన్, టూ, త్రీ, ఫోర్.. షేక్ హసీనా ఈజ్ ఏ డిక్టేటర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. నిరసన కారులను అదుపు చేసేందుకు బంగ్లాదేశ్‌లో పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది కొద్ది వారాలుగా ప్రయత్నిస్తున్నారు. కానీ నిలువరించలేకపోతున్నారు. కొన్ని విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన 'పూర్ణ అసహయోగ్ ఆందోళన్' ఢాకా నగరంతో పాటు కొద్ది రోజుల్లోనే దేశ వ్యాప్తంగా విస్తరించింది. ప్రధాన మంత్రి షేక్ హసీనా పదవి నుంచి దిగిపోవాలనే విపరీతమైన డిమాండ్ చేయడంతో విద్యార్థి నాయకులు నిరసనలకు పిలుపునివ్వడంతో ఆ దేశంలో శాంతి భద్రతలు మరింతగా క్షీణించాయి. సివిల్ సర్వీసెస్ కోటాలో సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ విద్యార్థులు బయటికి వచ్చారు. రోడ్లు, రైల్వే లైన్లను మూసేయడం, కార్యకలాపాలను దిగ్బంధించడం మొదలుపెట్టారు. ఈ కోటా విధానం హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ అనుచరులకు అనుకూలంగా ఉందని వారు గొంతెత్తారు. జూలై 18 నాటికి ప్రశాంతత కోసం హసీనా చేసిన వ్యాఖ్యలపై విద్యార్థులు కదం తొక్కారు. ఆమె పదవి నుంచి దిగిపోవాలని, కొత్త ప్రభుత్వం రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భవనాలతో పాటు బంగ్లాదేశ్ టెలివిజన్ మెయిన్ ఆఫీసును కూడా తగులబెట్టారు. జూలై 21న బంగ్లాదేశ్ సుప్రీం కోర్టు ఉద్యోగ కోటాను తిరిగి ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఈ కోర్టు నిర్ణయాన్ని నిరసనకారులు హసీనా ప్రభుత్వంతో వారు చేసుకున్న పొత్తుగా భావించారు. అయినా కోర్టు తీర్పుతో నిరసనకారుల సంతృప్తి చెందలేదు. జరిగిన ఘర్షణల్లో 14 మంది పోలీసు అధికారులు, మరో 68 మంది మరణించారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఇక్బాల్ కరీం భుయాన్ ప్రజలవైపే నిలబడ్డారు. దళాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ హత్యలను ఖండించారు. ప్రస్తుత ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ సాయుధ దళాలు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాయని అని పేర్కొన్నారు. ఇక చివరి నిరసనగా ఢాకాకు లాంగ్ మార్చ్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని ఇంటిని కూడా ముట్టడించారు. దీంతో షేక్ హసీనా దేశాన్ని విడిచి వెళ్లిపోవాల్సి వచ్చింది

## పూర్తి స్థాయి జాతీయ పార్టీగా బీజేపీ...

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ సొంతంగానే 370 సీట్లలో ఘన విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు ప్రచారం చేశారు. అయితే ఫలితాల వరకు వచ్చేసరికి మాత్రం.. బీజేపీ ఆ స్థాయి దూకుడును ప్రదర్శించలేకపోయింది. ఈ క్రమంలోనే బీజేపీ సొంతంగా లోక్‌సభలో మెజార్టీ మార్కును అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఎన్డీఏ కూటమిలోని పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటివరకు బీజేపీకి

కంచుకోటగా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాల్లో ఈసారి ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. ఇక గత 2 ఎన్నికల్లో దక్షిణాదిలో ఒక్క కర్ణాటక తప్ప మిగిలిన రాష్ట్రాల్లో పెద్దగా ప్రభావం చూపించలేకపోయిన బీజేపీ.. ఈసారి మాత్రం బాగా మెరుగైంది. కర్ణాటకలో ఉన్న 28 స్థానాల్లో 16 స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో కొనసాగుతుండగా.. మిత్రపక్షం జేడీఎస్ పార్టీ అభ్యర్థులు 2 స్థానాల్లో ముందంజలో ఉన్నారు. ఇక తెలంగాణలో బీజేపీ గతం కంటే ఎక్కువ సీట్లలో ఆధిక్యంలో కొనసాగుతోంది. 2019 లో 4 సీట్లు గెలుచుకున్న బీజేపీ ఈసారి దానికి రెట్టింపు స్థానాల్లో ముందంజలో ఉన్నారు. తెలంగాణలోని 17 స్థానాల్లో బీజేపీ 8 నియోజకవర్గాల్లో తన హవా కొనసాగిస్తోంది. కేరళలో బోణీ కొట్టిన కమలం పార్టీ రెండు స్థానాల్లో తన ఆధిక్యాన్ని కొనసాగించింది,

# ఇది రాజుగాడి అడ్డా..!

- మొదటి పేజీ తరువాయి

అసలేం జరుగుతుంది..: తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో సమారు 12 సంవత్సరాలగా ఆదే ఆఫీసులో పనిచేస్తూ... ఏ టేబుల్ నుంచి ఏ ఫైల్ మూవ్ చేయాలి, ఏ వ్యక్తితో ఏ పని చేయించుకోవాలో బాగా తెలిసిన వ్యక్తి రాజు ఇంకా చెప్పాలంటే తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీసు పై పట్టుసాధించిన ఏకైక వ్యక్తి చెప్పుకోవాలి... కాల క్రమంలో రాజుగాడు కాస్తా రాజుగారు గా మారి మరి కొంతమంది తన అనుంగ శిష్య బృంధంను ఎకంగా ఎనిమిది మందిని నియమించుకున్నాడంటే ఇతగాడి లెక్కలకు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు సైతం గులాం కావాల్సిందే... వందల్లో రిజిస్ట్రేషన్లు, లక్షల్లో నల్లడబ్బు.. కోట్లల్లో ఆస్తులు ఇవన్నీ ఇన్ కం ట్యాక్సు లెక్కల్లోకి వస్తాయనుకుంటున్నారా...? అక్కడే మీరు తప్పులో కాలేసారు..! ఈ సంపాదనకు లెక్క, పత్రం ఉండదు... ఇన్ కం ట్యాక్స్ కూడా కట్టాల్సిన అవసరం అంతకన్నా లేదు... ఇదే అదునుగా దండుకున్నోడికి దండుకున్నంత, అన్నట్టు ఇతగాడి హవా సాగిపోతుంది. వీడి స్కామ్ లో చిక్కుకుని అనేక మంది ప్రభుత్వ అధికారులు సస్పెండ్ అయ్యారని భహిరంగంగానే ఇక్కడ చర్చ జరుగుతుంది. ఇక వీరి పరివారంకు వద్దాం... మిగిలిన ఎనిమిది మంది సదరు రాజు గారి పరివారం. దానితో ఆఫీసులో వారు చెప్పిందే వేదం, చేసినదే శాశనం. తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసుకి సబ్‌రిజిస్ట్రారుగా అడుగు పెడితే సస్పెన్షన్‌తోనే బయటకు వెళతారు అనేది పూర్వం నుండి ఇక్కడ ఉన్న నానుడి. గతంలో రెడ్డి శ్రీనివాస్ , గునిపూడి రాజు ,పితల శేఖర్ , జోస్యుల రత్న కుమార్ కూడా యీ ఆఫీసులోనే సస్పెండ్ అయిన ప్రముఖుల్లో కొందరు... అప్పటి నుండి ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్లుతోటే కాలం గడపుతున్న ఆఫీసులో బి.వి.వి. సత్యనారాయణ సబ్ రిజిస్ట్రారుగా భాద్యతలు చేపట్టి ఆఫీసు లో ప్రయివేటు వ్యక్తుల హవాకు అడ్డుకట్ట వేసి కొంత వరకూ బయటపెట్టి గాడిన పెట్టడంతో... ఇప్పుడు ఆ ప్రయివేటు ఉద్యోగి తన అక్రమాలకు అవకాశం లేకపోవటంతో కొంత మంది లేఖర్లు ను అదే శాఖకు చెందిన కొందరు పెద్దల సహాయ సహాకారముతో ఆ సబ్ రిజిస్ట్రారునే యిబ్బందులకు గురిచేయటంతో గతంలో కొంత కాలం శెలవులోనికి వెళ్ళి అనంతరం డిప్యుటేషన్ మీద వేరే ఆఫీసుకి ఉద్యోగం వేయించుకొన్నారు. అయితే తప్పనిసరి పరిస్థితులలో సబ్ రిజిస్ట్రారు గా సత్యనారాయణే భాద్యతలు చేపట్టినప్పటికి సబ్ రిజిస్ట్రారు పైనే తన పరివారం అలాగే మోచేతి నీళ్లు తాగుతున్న కొంతమంది ప్రభుత్వ ఉద్యోగలు లేనిపోని నిందలు మోపటంతో భయపడి

గత కొంత కాలంగా సదరు సబ్ రిజిస్ట్రారు శెలవులోనే ఉండటానికి తన శక్తియుక్తులు ప్రదర్శించాడు రాజు. అయితే రాజు ఒక సాదారాణ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా తాడేపల్లిగూడెం ఆఫీసులో అడుగుపెట్టి అనతి కాలములోనే ఆఫీసులో ఉండే లోటుపాట్లు, డేటా ఎంట్రీలో ఉండే లొసుగులు, సబ్ రిజిస్ట్రార్లుకు దస్తావేజులపై ఉండే అవగాహన లోపాలే తనకు పెట్టుబడిగా మార్చుకొని లేఖర్లుతో కుమ్మక్కై తన బ్యాంకు బ్యాలెస్సులు, ఆస్తులు కూడబెట్టుకోవటంలో తనకు తానే సాటి గా నిరుపించుకున్నాడు....

# పవన్ స్వరంలో మార్పు

- మొదటి పేజీ తరువాయి

కొట్టాలో తెలియక సతమతమయ్యేవారు. అంతలా అప్పుడు రాజకీయాలను శాసించారు పవన్. ఆయన నోటి నుంచి వచ్చే ప్రతి మాట తూటాలా మారేది. ప్రత్యర్థి గుండెలను చీల్చుకుంటూ పోయేది. అయితే అటువంటి వ్యక్తి చేతికి అధికారం వచ్చేసరికి సమూల మార్పులు ఉంటాయని అంతా భావించారు. కానీ గత 50 రోజుల్లో కేవలం సమీక్షలు,సమావేశాలు కొనసాగిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి రావడం లేదుపవన్ డిప్యూటీ సీఎం తో పాటు నాలుగు మంత్రి పదవులను స్వీకరించి 50 రోజులు దాటుతోంది. కానీ గతం మాదిరిగా చురుకుతనం, పవర్ ఫుల్ నేతృత్వం కనిపించడం లేదు. అయితే అది అధికారంలో ఉన్నప్పుడు చెల్లదు కూడా. ఒక అధినేతగా పవర్ ఫుల్ నేతగా ఎదిగిన పవన్..అధికారం చేపట్టాక ఆ స్థాయిలో ప్రతాపం, ప్రభావం చూపలేకపోతున్నారు. చేతిలో ఆరు మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. ఆపై డిప్యూటీ సీఎం హోదా ఉంది. అయినా సరే అధికార దర్పం చూపేందుకు పవన్ ఇష్టపడడం లేదు. వాస్తవానికి పవన్ కూటమి ప్రభుత్వంలో హోం మంత్రి పదవి నిర్వర్తిస్తారని అంతా భావించారు. సీఎం తరువాత అంతటి పెద్ద పదవి అదే. సహజంగానే జనసైనికులు సైతం హోం మంత్రి పదవిలో పవన్ ను చూడాలనుకున్నారు. కానీ పవన్ మాత్రం దర్పం కంటే..ప్రజలకు మెరుగైన పాలన అందించే శాఖల కే ఇష్టపడ్డారు. ముఖ్యంగా గ్రామీణ నేపథ్యం ఉన్న శాఖలను ఎంచుకున్నారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,పర్యాటక, అటవీ శాఖ..ఇలా పల్లెపాలనకు సంబంధించిన అన్ని రకాల శాఖలను తన వద్ద ఉంచుకున్నారు. అయితే మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ దూకుడు తగ్గింది. సహజంగానే ఇది జనసైనికులకు మింగుడు పడని అంశం. అందుకే పవన్ క్షేత్రస్థాయిలోపర్యటనలు చేయాలని వారు ఆశిస్తున్నారు. గతం మాదిరిగా సమకాలీన

రాజకీయ అంశాలపై స్పందించాలని కోరుకుంటున్నారు. అయితే శాఖలపై పట్టు పెంచుకునేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారు. తన చుట్టూ యువ, నిజాయితీ అధికారులను నియమించుకుంటున్నారు. ప్రతిపక్షం మాదిరిగా అధికారంలో ఉన్నవాళ్లు మాట్లాడడం కుదరని పనిగా తేల్చి చెబుతున్నారు. శాసనసభలో సైతం ఇదే విషయాన్ని ప్రకటించారు. తాను తప్పు చేసినా.. కఠిన చర్యలు తీసుకోవాలని నేరుగా స్పీకర్ నే కోరారు. ఒక విధంగా చెప్పాలంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించే స్థాయిలో ఉంటారు. అధికారంలోకి వస్తే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఈ విషయం తెలుసు కనుక పవన్ తనపని తాను చేసుకుంటున్నారు. అవసరమైతేనే మాట్లాడుతున్నారు.

## ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల్లో భారత్ థర్డ్ పొజిషన్

- మొదటి పేజీ తరువాయి

యాపిల్ (ఐఫోన్), మొబైల్ ఫోన్స్ ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. భారతదేశం నుండి యాపిల్ ఐఫోన్ ఎగుమతుల పెరుగుదల కారణంగా, ఎలక్ట్రానిక్స్ 2024-25 (ఈజ25) ఏప్రిల్-జూన్ త్రైమాసికం (ఖ1) చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 10 దేశాల ఎగుమతులలో భారతదేశం మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది.. కేవలం ఇంజనీరింగ్ వస్తువులు.. పెట్రోలియం ఉత్పత్తులు మాత్రమే అధిక ర్యాంక్‌లో ఉండగా.. 2023-24 (ఈజ24) అదే త్రైమాసికంలో ఎలక్ట్రానిక్స్ రంగం నాల్గవ స్థానాన్ని ఆక్రమించింది. వాణిజ్య విభాగం విడుదల చేసిన డేటా ప్రకారం, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 22 శాతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (ఈజ25) క్యూ1 ముగింపులో వి8.44 బిలియన్లకు చేరుకుంది. ఈ క్రమంలో అశ్విని వైష్ణవ్ కీలక ట్వీట్ చేశారు. భారత్ ఎలక్ట్రానిక్స్ ఎగుమతి ఇప్పుడు టాప్ 3లో ఉందని పేర్కొన్నారు. మేకింగ్ ఇన్ ఇండియా.. ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేస్తుందంటూ పేర్కొన్నారు. ప్రధాని మోదీ కూడా స్పందించారు. అశ్విని వైష్ణవ్ ట్వీట్ కు రిట్వీట్ చేసిన ప్రధాని మోదీ.. ఇది నిజంగా ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్‌లో భారతదేశం నైపుణ్యం మా వినూత్నమైన యువశక్తి ద్వారా ఆధారితమైనది. సంస్కరణలు, ప్రోత్సాహంపై మా ప్రాధాన్యతకు ఇది నిదర్శనం మేక్ ఇన్ ఇండియా అని పేర్కొన్నారు. రానున్న కాలంలోనూ ఇదే జోరును కొనసాగించేందుకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు.

## హైదరాబాద్ లోనే కొడాలి...

- మొదటి పేజీ తరువాయి

తనను గుడివాడలో ఓడించేదెవరు? అంటూ సవాల్ విసిరిన సందర్భాలు కూడా అనేక సార్లు ఉన్నాయి. ప్రధానంగా చంద్రబాబు, లోకేష్ లపై చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికీ తెలుగుతమ్ముళ్లు గుర్రుగా ఉన్నారు. అయితే ఇప్పటి వరకూ ఓటమి ఎరుగని కొడాని నాని గుడివాడలో తొలిసారి ఓటమిపాలయ్యారు. గతంలో ఎన్నోమార్లు ఆయనను ఓడించాలన్న టీడీపీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆయనకు గుడివాడలో తిరుగులేదని భావించారు. 2024 ఎన్నికల్లోనూ తనను ఓడంచడం అసాధ్యమని ఆయన గట్టిగా నమ్మారు. ఒకటి.. తాను గుడివాడలో చేసిన అభివృద్ధితో పాటు వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు మరోసారి తనను గెలుపు తీరాలకు చేరుస్తాయని ఆయన నమ్మకంగా ఉన్నారు. అలాంటిది వెనిగండ్ల రాము చేతిలో ఆయన దారుణంగా ఓటమిపాలయ్యారు. నిజానికి ఆయన ఊహించని ఓటమి. ఇది జీర్ణించుకోవడానికి ఆయన చాలా సమయం పట్టింది. హైదరాబాద్ లోనే... దీంతో కొడాలి నాని గుడివాడను వదిలేసి హైదరాబాద్ కే ఎక్కువ సమయం పరిమితమయ్యారు. తన ముఖ్య అనుచరులకు మినహా ఆయన ఎవరికీ అందుబాటులో లేకుండా పోయారు. పార్టీ కార్యక్రమాలను కూడా నిర్వహించడం లేదు. కొంత కాలం దూరంగా ఉండాలని డిసైడ్ అయినట్లుంది. తనను లక్ష్యంగా చేసుకుంటారని కొడాలి నానికి తెలియంది కాదు. అందుకే ఆయన ముందు జాగ్రత్తగా గుడివాడకు దూరంగా ఉంటున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. హైదరాబాద్ లో ఉంటూ అవసరమైతే తప్ప ఎవరికీ ఫోన్ లు కూడా చేయడం లేదు. ఎవరైనా ఆయనను కలవాలనుకుంటే హైదరాబాద్ కు వెళ్లి కలవడం మినహా మరో అవకాశం లేదు. అయితే తాజాగా అందుతున్న సమాచారం మేరకు కొడాలి నానిపై వరస కేసులు నమోదవుతున్నట్లు తెలిసింది. ఆయనను లక్ష్యంగా చేసుకుని పోలీసులు పావులు కదుపుతున్నారు. పాత కేసులు తిరగదోడుతున్నారని తెలిసింది. త్వరలోనే కేసులు నమోదు చేసి కొడాలి నానిని అరెస్ట్ చేస్తారని గుడివాడలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దీంతో కొడాలి నాని అనుచరులు ఆందోళనలో ఉన్నారు. తమ నేత అరెస్టయితే తమ పరిస్థితి ఏంటన్న ఆవేదనలో ఉన్నారు. అయితే కొడాలి నాని మాత్రం గుడివాడ రాకుండా హైదరాబాద్ లో ఉంటూ తనపై నమోదయిన కేసులపై న్యాయస్థానాలను ఆశ్రయించే పనిలో ఉన్నారని చెబుతున్నారు. మొత్తం మీద కొడాలి నాని అరెస్ట్ కు అంతా సిద్ధమయినట్లు జరుగుతున్న ప్రచారంతో వైసీపీ కార్యకర్తల్లో అలజడి ప్రారంభమయింది.

## కోట్ల కామ్ అయిపోయారే...

- మొదటి పేజీ తరువాయి

ఆయన చాలా రోజుల తర్వాత శాసనసభకు పోటీ చేశారు. నిజానికి ఆయన కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాలని ఉన్నా.. చంద్రబాబు డోన్ టిక్కెట్ ఇవ్వడంతో తప్పని సరి పరిస్థితుల్లో ఆయన శాసనసభకు పోటీ చేయాల్సి వచ్చింది. ఆయన ఎన్నికల వేళ నేరుగా కూడా ప్రజలతో చెప్పారు. తాను కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాల్సి ఉందని, అయితే అనివార్య కారణాలతో పోటీ చేయలేకపోయానని కన్నీటి పర్యతంతమయ్యారు. అంటే చంద్రబాబు అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి వర్గంలో స్థానం దక్కదని ఆయన ముందే ఊహించారా? అన్న ప్రశ్న తలెత్తుతుంది.. నిజానికి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎప్పుడూ శాసనసభ వైపు చూడలేదు. ఢిల్లీ వైపు ఆయన చూపు ఉంటుంది. పార్లమెంటు సభ్యుడిగా ఉంటే ఆ గౌరవం వేరు అని ఆయన భావిస్తారు. కుటుంబానికి ఉన్న ప్రతిష్టతో పాటు గౌరవం కూడా నిలబడుతుందని ఆయన ఆశిస్తారు. కానీ ఈసారి మాత్రం అలా జరగక పోవడంతో డోన్ నియోజకవర్గంలో ఆయన తప్పనిసరి పరిస్థితుల్లో పోటీ చేయాల్సి వచ్చింది. తీరా గెలిచిన తర్వాత కనీసం మంత్రి పదవి అయినా దక్కుతుందని భావిస్తే అది కూడా దక్కలేదు. కర్నూలు జిల్లా నుంచి టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డిలు మంత్రులుగా ఎంపిక చే?సుకోవడంతో కోట్ల సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. దీంతో పాటు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే కేఈ వర్గం కూడా గుర్రుమంటుందని చంద్రబాబు భావించి ఉండవచ్చు. అది కూడా ఆయనకు మైనస్ పాయింట్ గా మారిందనే చెబుతారు. అందుకే ఇటు కేఈ కుటుంబంలో గెలిచిన శ్యాంబాబుకు గాని, కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి గాని మంత్రి పదవి ఇవ్వకుండా చంద్రబాబు రెండు కుటుంబాలను పక్కనపెట్టారంటారు. ఈ నేపథ్యంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి గెలిచిన తర్వాత యాక్టివ్ గా లేరు. ఆయన మాటే వినిపించడం లేదు. కేవలం డోన్ నియోజకవర్గానికే పరిమితమయ్యారు. కర్నూలు జిల్లా రాజకీయాలకు కూడా ఆయన దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. గెలిచి కూడా ఇంత నిరాశలో ఉన్నది కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాత్రమేనంటూ కామెంట్స్ వినపడుతున్నాయి.

# బిల్లులా... కేసులా....

- మొదటి పేజీ తరువాయి

హోం మంత్రి అమిత్ షాను కలుస్తున్నారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. వారం రోజుల వ్యవధిలో విజయసాయిరెడ్డి అమిత్ షాను కలవడం రెండోసారి. సాధారణంగా అమిత్ షా అపాయింట్మెంట్ అంత ఈజీగా లభించదు. ఆయన కేంద్ర హోంమంత్రి తో పాటు బిజెపిలో కీలక నేత. పాలనాపరమైన అంశాలతో పాటు పార్టీ వ్యవహారాల్లో బిజీగా ఉంటారు. అటువంటి నేతతో వరుసగా విజయసాయిరెడ్డి భేటీలు జరుపుతుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. వైసిపి కీలక నేతగా ఉన్న విజయసాయి రెడ్డి పై అనేక రకాల కేసులు ఉన్నాయి. వైసిపి హయాంలో భూకబ్జా చేశారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇటీవల దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి వ్యవహారంలో బలంగా ఆయన పేరు వినిపించింది. సొంత పార్టీలో సైతం ఆయనకు పెద్దగా ఎవరు అండగా నిలవలేదు. అయినా సరే పార్టీ అధినేత జగన్ వెంట నిత్యం కనిపిస్తున్నారు. మొన్నటికి మొన్న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జగన్ తలపెట్టిన ధర్నాకు.. జాతీయ స్థాయి నేతల సమీకరణ దగ్గరుండి చూశారు విజయసాయిరెడ్డి. కానీ ఆ ధర్నాకు హాజరయ్యింది ఎన్డీఏ వ్యతిరేక పక్షాలు. ముఖ్యంగా బిజెపిని వ్యతిరేకించే పార్టీల నేతలే అక్కడకు వచ్చారు. అదే సమయంలో విజయసాయిరెడ్డి ఎన్ డి ఏ విధానాలను తప్పుపడుతూ మాట్లాడారు కూడా. ప్రతిపక్షాలకు లోక్ సభ డిప్యూటీ స్పీకర్ పదవి కేటాయించాలని కూడా కోరారు. అయితే ఒకవైపు ఎన్డీఏ, బిజెపి వ్యతిరేక వ్యాఖ్యానాలు చేస్తూనే.. బిజెపి అగ్ర నేతలను వరుసగా కలుస్తుండడం హాట్ టాపిక్ గా మారింది. విజయసాయిరెడ్డి బిజెపి అగ్రనేతల ఆగ్రహాన్ని తగ్గించేందుకే తరచూ కలుస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. వైసిపి ఇండియా కూటమికి దగ్గరైనట్లు వార్తలు వస్తున్నాయి. ఆ కూటమి జాతీయ నాయకులు సైతం జగన్ కు అండగా నిలిచారు. ఏపీలో టీడీపీ కూటమిలో బిజెపి ఉండడంతో.. జగన్ సైతం జాతీయస్థాయిలో ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా మారాల్సిన అవసరం ఏర్పడింది. అదే సమయంలో తనపై అక్రమాస్తుల కేసులు మళ్లీ తెరపైకి వస్తే ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. వీటన్నింటిపై చర్చించేందుకే బిజెపి అగ్ర నేతలను విజయసాయిరెడ్డి కలుస్తున్నారని టాక్ నడుస్తోంది. మరోవైపు వైసీపీ రాజ్యసభ సభ్యుల వ్యవహారంపై ప్రత్యేక కథనాలు వస్తున్నాయి. వారికి కూటమి నేతలు టచ్ లోకి వచ్చినట్లు సాక్షిలో ప్రత్యేక కథనం వచ్చింది. రాజ్యసభ సభ్యులకు కొనుగోలు వ్యవహారం జరుగుతోందని అనుమానిస్తూ వైసీపీ మీడియా ప్రత్యేక కథనాలు ప్రచురిస్తుండడం విశేషం. సరిగ్గా ఇదే సమయంలో విజయసాయిరెడ్డి అమిత్ షా ను కలవడం వైసీపీకి షాక్ ఇచ్చే విషయమే. ఒక్కో ఎంపీ కి 50 నుంచి 70 కోట్ల రూపాయలు చెల్లించి కొనుగోలు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారన్నది ఈ కథనం సారాంశం. సొంత పత్రికలోనే ఈ కథనాలు రావడంతో వైసీపీలో సైతం ఒక రకమైన ఆందోళన నెలకొంది. రాజ్యసభలో వైసిపి పక్ష నేతగా విజయసాయిరెడ్డి ఉన్నారు. ప్రస్తుతం వైసీపీకి రాజ్యసభలో 11 మంది సభ్యుల బలం ఉంది. జగన్ ధైర్యం కూడా వీరే. అదే సమయంలో కొద్ది రోజులపాటు రాజ్యసభలో బిజెపికి బలం ఆశించిన స్థాయిలో ఉండదు. త్వరలో జరిగే ఎన్నికలతో రాజ్యసభలో బిజెపికి అవసరమైన ప్రాతినిధ్యం పెరుగుతుంది. అయితే అత్యవసరంగా కొన్ని కీలక బిల్లులు ఆమోదం పొందాల్సి ఉంది. అందుకే విజయసాయిరెడ్డిని అమిత్ షా పిలిపించుకొని మాట్లాడినట్లు సమాచారం. మొత్తానికి అయితే విజయసాయిరెడ్డి కేంద్ర పెద్దలను వరుసగా కలుస్తుండడం రకరకాల అనుమానాలకు తావిస్తోంది.

## పాదయాత్రకు సిద్ధమౌతున్న షర్మిళ

- మొదటి పేజీ తరువాయి

వైసిపి ఓటమికి ఎక్కువగా పని చేశారు. తాను అనుకున్నది సాధించారు. జగన్ ను గద్దె దించాలని లక్ష్యంతో పనిచేసిన ఆమె సక్సెస్ అయ్యారు. వైసీపీ ఓటమితోనే పార్టీ క్యాడర్ తో పాటు నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు వస్తారని భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు పాదయాత్ర చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఒక రకమైన చేంజ్ కనిపిస్తుందని అంచనా వేస్తున్నారు. వైసీపీకి ఘోర పరాజయంతో జగన్ రాష్ట్రంలో ఉండేందుకు కూడా ఇష్టపడడం లేదు. వైసీపీ సీనియర్లు సైలెంట్ అయ్యారు. జూనియర్లు సైతం జగన్ కు దూరంగా జరుగుతున్నారు. ఇటువంటి తరుణంలో పాదయాత్ర చేస్తే ప్రజల్లో స్థానాన్ని సంపాదించుకోవడంతోపాటు వైసిపి క్యాడర్ను కాంగ్రెస్ వైపు మళ్లించవచ్చని భావిస్తున్నారు షర్మిల. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహం పనిచేసింది. వైసిపి ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. కాంగ్రెస్ పార్టీకి కావాల్సింది కూడా ఇదే. అందుకే వైసిపి నేతలను ఆకర్షించే పనిలో పడింది కాంగ్రెస్. అందుకే షర్మిల పాదయాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో.. మూడు విడతల్లో పాదయాత్ర చేసేందుకు షర్మిల సిద్ధపడినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చి రెండు నెలలు దాటకముందే ఆమె ఇలాంటి నిర్ణయం తీసుకోవడం విశేషం. తెలుగు నాట పాదయాత్ర చేసిన ఏ నేత ఫెయిల్ కాలేదు. 2003లో సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకి రాగలిగారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. తాను సీఎం కావడమే కాదు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన ఎంపీలను గెలిపించి ఇచ్చారు. అటు తరువాత చంద్రబాబు పాదయాత్ర చేశారు అధికారంలోకి వచ్చారు. జగన్ పాదయాత్ర చేసి మంచి విజయాన్ని దక్కించుకున్నారు. అయితే 2013లో షర్మిల పాదయాత్ర చేశారు. అన్న జగన్ జైలులో ఉండడంతో ఆయన తరుపున ఉమ్మడి రాష్ట్రంలో నడిచారు. కానీ వైసీపీని అధికారంలోకి తేలేకపోయారు. వైసీపీ నాయకులు పార్టీ నాయకత్వం పై అసంతృప్తితో ఉన్నారు. జగన్ వైఖరి నచ్చని చాలామంది సీనియర్లు రాజకీయంగా సైలెంట్ అయ్యారు. మరికొందరు కూటమి పార్టీల్లో చేరాలనుకున్నా ఆహ్వానం లేదు. మరోవైపు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుంది. వచ్చే ఎన్నికల నాటికి మంచి స్థితిలోకి వస్తుందని విశ్లేషణలు ఉన్నాయి. అదే సమయంలో ఏపీ పై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టింది. వైసీపీలో ఉన్న నాయకులు, క్యాడర్ అంతా కాంగ్రెస్ పార్టీ దే వారు తిరిగి పార్టీలో చేరితే పూర్వ వైభవం ఖాయం. ఇప్పుడు గానీ షర్మిల తో పాదయాత్ర చేస్తే వైసిపి క్యాడర్ చీలి పోతుందని కాంగ్రెస్ పార్టీ అంచనాకు వచ్చింది. షర్మిల తన పాదయాత్రను మూడు విడతల్లో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్రలో.. మూడు విడుదలగా పాదయాత్ర చేసి సుదీర్ఘకాలం పాటు ప్రజల్లో ఉండాలని భావిస్తున్నట్లు సమాచారం.

# ఈరోజు దేశ వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు అమలులోకి వచ్చిన రోజు...

## నేడు మండల్ డే
## బీసీల ఆరాధ్యులు బీ.పి మండల్, మాజీ ప్రధాని వి.పి.సింగ్ లు




ఆగస్టు, 7, 1990 సనీవత్సరం రోజున... మన భారతదేశంలో మొదటి సారి బీసీలకు విద్య, ఉద్యోగలలో 27%రిజర్వేషన్లు ప్రాసాధించిన మాజీ ప్రధాని వి.పి. సింగ్ ,రిజర్వేషన్లకు ఆద్యుడయి నటువంటి బిందెశ్వర్ ప్రసాద్(బి పి మండల్)లకు వెనుకబడిన కులాలకు చెందిన మనమంతా ఋణపడి ఉండాలి.

**వారి గురించి తెలుసుకుందాం:**

బిందేశ్వరి ప్రసాద్ మండల్(1918?1982) భారతదేశ పార్లమెంటు సభ్యుడు, సంఘ సంస్కర్త. అతను రెండవ వెనుకబడిన తరగతుల కమీషన్ (మండల్ కమీషన్ గా సుపరిచితం) కు చైర్మన్ గా వ్యవహరించాడు. అతను ఉత్తర బీహార్ లోణి సహర్సా లో అత్యంత ధనుకులైన యాదవ్ జమీందారీ (భూస్వాములు) కుటుంబం లో జన్మించాడు. కమీషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని "అదర్ బేక్ వర్డ్ క్లాసెస్" (ఇతర వెనుకబడిన కులాలు) గా నివేదిక ప్రకారం నివేదించింది. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉన్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది.

విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (జూన్ 25, 1931 – నవంబరు 27, 2008), భారతీయ రాజకీయ నాయకుడు, భారతదేశ ఏడవ ప్రధానమంత్రిగా 1989 నుండి 1990 వరకు పనిచేసాడు. మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలకు 27% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించిన ప్రధాని.

**మండల్ కమిషన్ నివేదిక:**


మండల్ కమిషన్ భారతదేశంలోని సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులని అధ్యయనం చేసే కమీషన్. దీనిని 1979 జనవరి 1 న అప్పటి జనతాపార్టీ కి చెందిన భారత ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ చే ప్రారంభించబడినది. ఆ కాలంలో ఏర్పాటు చేసిన కమిషన్ ఛైర్మన్ గా బి.పి.మండల్ వ్యవహరించాడు. అతను రూపొందించిన మండల్ కమిషన్ నివేదిక భారత దేశంలో వెనుక బడిన తరగతులు, యితర వెనుక బడిన తరగతులు గా సూచించబడిన కులాలకు సామాన్య జన స్రవంతిలో అనుసంధానం చేసే మార్గాలను అధ్యయనం చేసి క్రమ బద్ధము, న్యాయ బద్ధమూ అయిన విధాన నిర్మాణాన్ని ప్రభుత్వానికి సమర్పించింది. కానీ ఆ సమయానికి మురార్జీ దేశాయి ప్రధాని పదవినుండి వైదొలగ వలసి వచ్చింది. తరువాత కాంగ్రెస్ పాలనలో సుమారు 10 సంవత్సరాలు మండల్ కమిషన్ నివేదిక బుట్ట దాఖలు అయిపోయింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పతనమై వి.పి. సింగ్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మండల్ కమిషన్ నివేదికకు తన ప్రభుత్వ ఆమోద ముద్ర వేసాడు.ఈ నిర్ణయం ఉత్తర భారతదేశంలోని పట్టణ ప్రాంతాలలోని ఉన్నత కులాలకు చెందిన యువత నుండి విస్తృతమైన నిరసనలకు దారితీసింది. దాని ఫలితంగా దేశంలో రేగిన కల్లోలం మూలంగా, స్వయాన వి.పి. సింగ్ తన రాజకీయ జీవతాన్నే మూల్యంగా చెల్లించవలసి వచ్చింది.

ఓబిసి రిజర్వేషన్లను (క్రిమిలేయర్ కంటే దిగువన) 2008 లో సుప్రీం కోర్టు సమర్థించింది.

# భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించింది చేనేత

## -నేడు జాతీయ చేనేత దినోత్సవం


( పెండ్యాల రామ్ కుమార్, మంథని )



భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. భారత స్వాతంత్రోద్యమంలో చేనేత అహింసాయుత ఉద్యమానికి నాంది పలికిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రానికి చెందిన యర్రమాద వెంకన్న నేత చేనేత దినోత్సవానికి సరైన తేదీ కోసం అధ్యయనం చేశాడు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటిసారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలోని టౌన్‌హాల్‌లో 1905 ఆగస్టు 7న భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతోపాటూ దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారు. అలా విదేశి వస్తు బహిష్కరణలో కీలకపాత్ర వహించిన ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా చేయాలని పిలుపునిచ్చాడు.అప్పటి భారత రాష్ట్రపతిప్రతిభా పాటిల్, అప్పటి కేంద్ర జౌళీ శాఖ మంత్రి శ్రీ శంకర్ సింగ్ వాఘేలా, ఎల్.కె.అద్వానీ లతోపాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు వెంకన్న ప్రయత్నాన్ని అభినందిస్తూ సందేశాలు పంపారు. 2008 నుండి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా జరిపింది. 2008, ఆగస్టు 7న హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖరరెడ్డి వచ్చాడు. 2012, ఏప్రిల్ 6న రవీంద్రభారతిలో వెంకన్న సారథ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, ఆవశ్యకతను వివరిస్తూ స్వదేశీయం సంగీత నృత్య రూపకం ప్రదర్శించారు. 2012, ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించాడు. 2014లో అదే రాజ్ ఘాట్ లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికం చేస్తామని మాటిచ్చాడు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర ప్రాంత ప్రభుత్వాల అంగీకారంతో 2015, జూలై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది.2015,ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో అధికారికంగా ప్రారంభించారు.

# భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్

## నేడు ఆయన వర్ధంతి



భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్.. వంగదేశంలో 1861 మే 7 వ తేదీన దేవేంద్రనాథ ఠాగూర్, శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జన్మించాడు. ఠాగూర్ గానూ, రవీంద్రుని గాను ప్రసిద్ధుడైన ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి ఈయనే. రవీంద్రుడు కేవలం రచయితగానే ఉండిపోక, బాలల హృదయాలను వికసింపచేయటానికై ప్రాచీన మునుల గురుకులాల తరహాలోనే శాంతినికేతన్‌గా ప్రసిద్ధి గాంచిన విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. అది అయిదుగురు విద్యార్థులతో మొదలై, క్రమంగా విస్తరించింది. చిన్న పిల్లలు ఉపాధ్యాయుల ఇళ్ళల్లో భోజనం చేసేవారు. ప్రాతఃకాలానే నిద్ర లేవడం, కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శుభ్రపరచుకొని స్నానం చేయడం, ప్రార్థన చేయటం, నియమిత వేళలలో నిద్ర పోవటం వారి దినచర్య. ఆరోగ్యం కాపాడుకోవటం, పరిశుభ్రత, సత్యాన్నే పలుకుట, కాలినడక, పెద్దలను, గురువులను గౌరవించటం వారికి నేర్పేవారు. 1919 లో కళా భవన్ ను ఆయన స్థాపించారు. ఇక్కడ విద్యారు&థలు విభిన్న కళలను నెర్చుకునెవారు.స్వాతంత్ర్య సాధన,జనగణమణరవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. హిందూ మేళాలో దేశభక్తి గీతాలను పాడాడు. పృథ్వీరాజు పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించాడు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్‌ను నిర్బంధించినపుడు రవీంద్రుడు తీవ్రంగా విమర్శించాడు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖపాత్ర వహించాడు. జాతీయ నిధికి విరాళాలు వసూలు చేశాడు. రవీంద్రనాథ టాగోర్ 1896 లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరాన్ని ఆలపించాడు. రవీంద్రుడు వ్రాసిన ' జనగణమణ ' ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం", "జనగణమన" లపై దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన' దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన ను జాతీయ గీతంగా వందేమాతరం ను జాతీయ గేయంగా ప్రకటించాడు. అదే సమయంలో రెండూ సమాన ప్రతిపత్తి కలిగి ఉంటాయని స్పష్టం చేసాడు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు రవీంద్రుడు మానసికంగా కృంగిపోయి అనారోగ్యానికి గురి అయ్యాడు. తీవ్రంగా వ్యాధితో బాధపడుతూ, చికిత్సకై కలకత్తా నగరానికి వెళ్లాడు. కానీ ప్రయోజనం లేకపోయింది. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మానవతావేత్తగా టాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. గీతాంజలి', గోరా, ఘరే బైరే మొదలైన రచనలన్నీ సహజత్వం ఉట్టిపడేలా సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా వాడుక భాషలో, సరళమైన శబ్దాలతో ఉండేలా, దేశభక్తిని, విశ్వమానవ సౌభ్రాతత్వం చాటేలా రెండు గీతాలను భారతదేశం(జనగణమన), బంగ్లాదేశ్ (అమార సోనార్ బంగ్ల) జాతీయ గీతాలను రచించారు. ఈయన కేవలం గీత రచయిత మాత్రమే కాదు.. నాటక రచయిత, నాటక కర్త, వక్త, వ్యాఖ్యతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రసిద్ధి చెందాడు. వీటితో పాటు ప్రపంచ ప్రజలందరినీ ఉత్తేజపరిచే సందేశాన్నిచ్చిన విశ్వకవి మాతృభూమి, మానవ సంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ 1941వ సంవత్సరంలో ఆగస్టు 7వ తేదీన తుదిశ్వాస విడిచారు. రవీంద్రుని రచనలలో గీతాంజలి చాలా గొప్పది. ప్రపంచ సాహిత్యంలో ఇది గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమభావంతో చూచి శ్రమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. రవీంద్రుని గీతాంజలిలో విస్తృతంగా జనప్రియమైన రచన, "ఎక్కడ మనస్సు నిర్భయంగావుంటుందో,ఎక్కడమానవుడు సగర్వంగా తల ఎత్తుకుని తిరుగుతాడో,ఎక్కడవిజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో,ఎక్కడ ప్రపంచం ముక్కముక్కలై ఇరుకైన గోడల మధ్య మ్రగ్గిపోవదో,ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బాహిరిల్లుతవో,ఎక్కడా విరామమైన అన్వేషణ,పరిపూర్ణత వైపు చేతులుచాస్తుందో,ఎక్కడ పరిశుద్ధ జ్ఞానవాహిని మృతాంధ విశ్వాసపుటెడారిలో ఇంకిపోదో,తలపులో పనిలో నిత్య విశాల పథాలవైపు ఎక్కడ మనస్సు పయనిస్తుందో–ఆ స్వేచ్ఛాస్వర్గంలోకి, తండ్రీ! నా దేశాన్ని మేల్కాంచేట్టు అనుగ్రహించు. ఇది యిప్పటికి ఎప్పటికి ఓ మహా అద్భుత కావ్యం చరిత్రలో నిలిచిపోతుంది.

# జగన్ కు రాజ్యసభ సభ్యులు ఝలక్...

- మొదటి పేజి తరువాయి

రాజ్యసభ సభ్యులు షాక్ ఇవ్వబోతున్నారన్న ప్రచారం జరుగుతుంది. అయితే ప్రస్తుతం వైసీపీలో ఉన్న ప్రజాప్రతినిధుల్ని చేర్చుకోవడానికి టీడీపీ, జనసేనలు సిద్దంగా లేవు. దాంతో పార్టీ మారాలని చూస్తున్న వైసీపీ నేతలు కొత్త రూటు పడుతున్నారంట.వైసీపీకి త్వరలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు ఝలక్ ఇవ్వడం ఖాయమన్న ప్రచారం జరుగుతుంది. రానున్న రోజులలో జగన్‌కు భారీ షాక్ తప్పదని అంటున్నారు. వైసీపీకి రాజ్యసభలో 11 మంది, లోక్ సభలో నలుగురు ఎంపీలు ఉన్నారు. వారిలో మెజారిటీ రాజ్యసభ సభ్యులు పార్టీ మారేందుకు సిద్ధం అవుతున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం కేంద్రంలో ఎన్డీఏ సర్కారుకి రాజ్యసభలో అవసరమైన బలంలేదు. కేంద్రం ప్రవేశ పెట్టిన బిల్లులు రాజ్యసభ బిల్లులు రాజ్యసభ ఆమోదం పొందాలంటే ఎన్డీఏలో లేని పార్టీల మద్దతు కూడా తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది.ఎన్డీఏ సర్కారుకి రాజ్యసభలో బయట పార్టీల మద్దతు అవసరమైన నేపథ్యంలో వైసీపీకి ఉన్న 11 మంది, బీఆర్ఎస్‌కు ఉన్న నలుగురు రాజ్యసభ సభ్యులు కీలకంగా మారారు. ఎన్డీఏ కూటమిలో లేకపోయినా బీఆర్ఎస్, వైసీపీలు తాము అధికారంలో ఉన్నప్పుడు అంశాల వారీ మద్దతంటూ.. మోడీ సర్కారుకు అన్ని విధాలా సహకరించాయి. అయితే ఈ సారి అలా బయట నుంచి మద్దతు తీసుకోవడం కంటే. ఎంపీలను పార్టీలో చేర్చుకోవడమే మేలని బీజేపీ పెద్దలు భావిస్తున్నారంట.ఏపీలో టీడీపీ, జనసేనలకు వైసీపీ వాసన అంటేనే గిట్టదు. ఇప్పుడా రెండు పార్టీలు ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ రాజ్యసభ ఎంపీల మద్దతు తీసుకుంటే.. కూటమిలో బీజేపీ పరిస్థితి డెలిగేట్‌గా మారుతుంది. అందుకే బయటనుంచి మద్దతు కంటే. వైసీపీ ఎంపీల్ని కలిపేసుకోవడమే బెటర్ అని బీజేపీ బాస్‌లు భావిస్తున్నారంట. గతంలో టీడీపీ రాజ్యసభ పక్షాన్ని విలీనం చేసుకున్నట్లు వైసీపీని మెర్జ్ చేసుకోవాలని చూస్తున్నారంట. అదే సమయంలో జగన్ తీరుతో తీవ్ర అసంతృప్తి, అసహనంతో ఉన్న పలువురు వైసీపీ ఎంపీలు బీజేపీతో టచ్ లోకి వెళ్లారంటున్నారు.పరాజయం పాలైనా వైసీపీ అధినేత జగన్ స్టైల్ మారడం లేదన్న అసంతృప్తి ఎంపీల్లో కనిపిస్తోందంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లోకి నలుగురైదుగురికే డైరెక్ట్ ఎంట్రీ ఉండేది. సజ్జల, వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి, విజయసాయి వంటి వారు మాత్రమే డైరెక్ట్‌గా జగన్‌తో మాట్లాడగలిగే వారంటారు. ఇక మిగిలిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు జగన్‌ని కలవాలంటే అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు పడాల్సి వచ్చేది. ఇప్పుడు ఓడిపోయాక కూడా జగన్ అదే వైఖరి ప్రదర్శిస్తుండటం రాజ్యసభ ఎంపీలకు మింగుడుపడటం లేదంట.నలభైఅయిదు రోజుల వ్యవధిలో జగన్ నాలుగో సారి బెంగళూరు ప్యాలెస్‌కు వెళ్లిపోయారు. దాంతో ఆయన ఎప్పుడు తాడేపల్లిలో ఉంటారో? ఎప్పుడు యలహంక కోటకు వెళ్తారో? అంతుపట్టక అసలు పార్టీ భవితవ్యం ఏంటో అర్థంకాక ఎంపీలు తమ రాజకీయ భవిష్యత్తుపై బెంగ పెట్టుకుంటున్నారంట. రాష్ట్రంలో శాంతి భద్రతలు అధ్వానం అంటూ జగన్ ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ధర్నా అట్టర్ ప్లాప్ కావడం, గత ఐదేళ్లలో ఇష్టారాజ్యంగా నాయకులు దోచుకున్నట్లు రోజుకోక కుంభకోణం బయటపడుతుండటంతో వైసీపీ నేతల్లో భయాలు మొదలయ్యాంట.ఇటీవలి ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయానికి కారణం జగన్ వైఖరే అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. దాంతో ఇక ఆయనతో ఉంటే తమ ఫ్యూచర్‌కే ప్రమాదమని వైసీపీ ఎంపీలు పార్టీ మారే యోచనలో ఉన్నారంటున్నారు. ఇంకా వైసీపీతో, జగన్ తో అంటకాగితే రాజకీయ జీవితం సమాధి కావడం తప్ప మరో ప్రయోజనం ఉండదని భావిస్తున్నారంట.. అయితే వారు టీడీపీ, జనసేనల వైపు ఆశగా చూస్తున్నా అటు నుంచి ఎలాంటి పాజిటివ్ సంకేతాలు రావడం లేదంట.తెలుగుదేశం, జనసేనలతో టచ్ లోకి వెళ్లేందుకు దారులు కనపడక .. బీజేపీ ద్వారా ఆ పార్టీలకు దగ్గర కావాలన్న ప్రయత్నాలు మొదలెట్టారని అంటున్నారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు టీడీపీ, జనసేనల్లో ఏ పార్టీ తీర్థం పుచ్చుకున్నా రాజ్యసభలో ఎన్డీఏ సర్కారుకి ప్లస్సే అందుకే బీజేపీ నేతలు కూడా రాయబారం నడిపే పరిస్థితి కనిపిస్తుంది. ప్రస్తుతం రాజ్యసభలో 11 మంది ఎంపీలు ఉన్న వైసీపీకి 8 మంది హ్యాండ్ ఇస్తే ఇక పార్టీ విలీనమైనట్లే.. మొత్తమ్మీద త్వరలోనే జగన్‌కి రాజ్యసభ ఎంపీల షాక్ తగలబోతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# తమ్ముళ్లలో అసంతృప్తులు ..?

- మొదటి పేజి తరువాయి

అందడం లేదు. ఫలానా పదవి ఇస్తామని కూడా చెప్పడం లేదు. దీంతో వారిలో ఆవేదన నెలకొంది. మరోవైపు నామినేటెడ్ పదవుల్లో జనసేన, బిజెపికి సైతం సర్దుబాటు చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీంతో పదవులు ఆశిస్తున్న టిడిపి నేతల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. అప్పట్లో అధినేత బుజ్జగించి.. తమను పక్కన పెట్టారని.. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం పిలిచి కూడా మాట్లాడడం లేదన్న ఆవేదనతో సదరు నేతలు ఉన్నారు. దీంతో టీడీపీలో చిన్నపాటి అసంతృప్తి ప్రారంభమైనట్టు స్పష్టమవుతోంది. ఇది నివురు గప్పిన నిప్పులా మారకముందే.. మేల్కొనాల్సిన అవసరం ఉందిటిడిపిలో సీనియర్లు అయిన దేవినేని ఉమా, ఆలపాటి రాజేంద్రప్రసాద్, బుద్ధ వెంకన్న, అశోక్ గజపతిరాజు, దాడి వీరభద్రరావు, కొనకల్ల నారాయణ వంటి వారు ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు. అనేక జిల్లాల్లో నాయకులు పోటీకి సిద్ధమైన తరువాత చంద్రబాబు నుంచి పిలుపు వచ్చింది. ఈసారి పొత్తులో భాగంగా ఎక్కువ సర్దుబాట్లు చేయాల్సి వచ్చినందున న్యాయం చేయలేనని.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు సమీపిస్తోంది. కానీ అధినేత నుంచి భరోసా లేకపోవడంతో క్షేత్రస్థాయిలో నాయకులు అసంతృప్తితో రగిలిపోతున్నారుపవన్ కోసం పిఠాపురం సీటును వర్మ త్యాగం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేస్తామని వర్మ కు హామీ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు వర్మను పట్టించుకోవడం లేదన్న టాక్ నడుస్తోంది. ఇటీవల కార్యకర్తల సమావేశంలో సైతం తన ఆవేదనను వ్యక్తపరిచినట్లు సమాచారం. నాకే దిక్కులేదు నీకేం చేయగలను అంటూ నిట్టూర్చినట్లు తెలుస్తోంది. మరో సీనియర్ నేత బుద్ధ వెంకన్న పరిస్థితి కూడా అలానే ఉంది. పార్టీ కోసం పని చేస్తే పదవులు లేవు కదా.. కనీసం మాట కూడా చెల్లుబాటు కావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈఇద్దరే కాదు చాలామంది ఇదే రీతిలో బాధపడుతున్నారు.టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో పార్టీ నాయకులు ఆనందపడిపోయారు. తమకు నామినేటెడ్ పదవులు తప్పవని భావించారు. కానీ ఆ పదవుల్లో సైతం.. మూడు పార్టీలకు పంపకాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవుల్లో సైతం అదే ఫార్ములాను అనుసరించనున్నారు. ఇది కూడా టిడిపి నేతల్లో అసంతృప్తికి కారణమవుతోంది. చంద్రబాబు గుర్తించి సరిదిద్దుకుంటే పర్వాలేదు? లేకుంటే మాత్రం టిడిపిలో అసంతృప్తి జ్వాలలు పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# బూడిద చెరువుకు గండి

**నెల్లూరు, పెన్ పవర్ ఆగస్టు 6:** నెల్లూరు జిల్లాలో థర్మల్ పవర్ ప్రాజెక్టుకు చెందిన బూడిద చెరువుకు గండి పడింది. దీంతో నీటితో కలిసిన బూడిద దిగువ ప్రాంతాలకు చేరింది. పంట పొలాలను బూడిద కమ్మేసింది. ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తు?న్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో శనివారం బూడిద చెరువుకు గండి పడింది. జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు సమీపంలోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఏపీ జెన్‌కో)కు చెందిన యాష్‌పాండ్ (బూడద చెరువు)కు గండిపడటంతో ప్రజలు ఆందోళనల్లో ఉన్నారు. బూడిద చెరువుకు గండిపడటంతో బూడిద నీరు సమీప పొలాలను ముంచెత్తుతోంది. ఈ చెరువుకు దిగువన ఉన్న సమీప గ్రామాల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ థర్మల్ పవర్ ప్రాజెక్టులో ప్రతి రోజు బొగ్గు ఆధారంగా 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. విద్యుత్ ఉత్పత్తిలో వినియోగించిన బొగ్గు, వినియోగం అయిపోయిన తరువాత నీరు, నల్ల బూడిద కలిసి పైపుల ద్వారా బయటకు వస్తుంది. ఈ బూడిదను నిల్వ చేయడానికి 300 ఎకరాల్లో యాష్‌పాండ్ (బూడిద చెరువు)ను ఏర్పాటు చేశారు. ఆ నీటితో కలిసిన నల్ల బూడిద పైపుల ద్వారా ఆ చెరువులోకి వచ్చి పడుతోంది. అయితే బూడిద చెరువు కట్టలు బలహీనంగా ఉండటంతో శనివారం సాయంత్రం 6.30 గంటల సమయంలో ఏకంగా 16 అడుగుల కట్ట తెగిపడింది. ఈ ఇది బూడిద చెరువుకు ఎడమవైపు గండికొట్టింది. దీంతో నీటితో కలిసిన నల్ల బూడిద చెరువుకు దిగువుకు కొట్టుకుపోతుంది.ఆయుదాలపాడు, మిట్టపాలెం, ముసునూరివాని పాలెం తదితర గ్రామాల పొలాల్లోకి బూడిద నీరు కొట్టుకురావడంతో పొలాలన్నీ బూడిదతో నిండిపోయాయి. పంటనష్టం జరిగే అవకాశం ఉందని రైతులు, సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలతో ఉన్నారు. అయితే సమాచారం తెలుసుకున్న జెన్‌కో అధికారులు చెరువు వద్దకు చేరుకుని పరిశీలించారు. గండిని పూడ్చే పని చేపట్టారు. అయితే శనివారం అర్ధరాత్రి వరకు గండి పూడ్చలేకపోయారు. దీంతో ప్రవహిస్తున్న బూడిద గ్రామాలను, పొలాలను చుట్టేస్తోంది. ఎప్పుడు ఏం జరుగుతోందనని ఆయా గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. దీంతో శనివారం అర్ధరాత్రి అయినప్పటికీ గండిపూడ్చలేకపోయారు అధికారులు. ఈ బూడిద పొలాలను నాశనం చేస్తుందని, పంటలు నష్టపోతాయని రైతులు, ప్రజలు అంటున్నారు.

# పారిస్ ఒలింపిక్స్ జావెలిన్ ఈవెంట్లో ఫైనల్లోకి దూసుకెళ్లిన నీరజ్ చోప్రా

**క్వాలిఫయర్ రౌండ్‌లో జావెలిన్ ను 89.34 మీటర్ల దూరం విసిరిన గోల్డెన్ బాయ్**

**ఫైనల్‌కు అర్హత సాధించిన వారిలో మనోడే టాప్**

**మరో భారత అథ్లెట్ కిషోర్ జెనా ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలం**




పారిస్ ఒలింపిక్స్ జావెలిన్ ఈవెంట్లో ఇండియన్ గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్లోకి దూసుకెళ్లారు. క్వాలిఫయర్ రౌండ్‌లో అతడు జావెలిన్ ను 89.34 మీటర్ల దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. నీరజ్ చోప్రా క్వాలిఫికేషన్ కోసం గ్రూప్–బీ నుంచి పోటీ పడ్డాడు. తన తొలి ప్రయత్నంలోనే జావెలిన్‌ను ఏకంగా 89.34మీ విసరడం గమనార్హం.


ఫైనల్‌కు అర్హత సాధించిన వారిలో మనోడే టాప్. ఆ తర్వాతి స్థానంలో గ్రెనడాకు చెందిన ఆండర్సన్ పీటర్స్ (88.63మీ.), జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ 87.76 మీటర్లతో మూడో స్థానంలో నిలవగా, పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నాలుగో స్థానంలో నిలిచాడు. ఇది నీరజ్ చోప్రా కెరీర్‌లో రెండో అత్యుత్తమ త్రో. 2022లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అతని అత్యుత్తమ వ్యక్తిగత త్రో వచ్చేసి 89.94 మీటర్లు. ఇక టోక్యో ఒలింపిక్స్‌లో 87.58 మీటర్ల దూరం విసిరి బంగారు పతకాన్ని గెలుచుకున్న విషయం తెలిసిందే. నీరజ్‌తో పాటు పాక్‌కు చెందిన అర్షద్ నదీమ్ కూడా ఫైనల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. తన మొదటి ప్రయత్నంలోనే జావెలిన్ ను 86.59 మీటర్లు విసిరి అర్హత సాధించాడు. అయితే, ఈ ఈవెంట్‌లో మరో భారత క్రీడాకారుడు కిశోర్ జెనా నిరాశ పరిచాడు. అతడు క్వాలిఫికేషన్ రౌండ్లోనే నిష్క్రమించాడు. తొలి ప్రయత్నంలో 80.73మీటర్లు, రెండో ప్రయత్నంలో ఫౌల్, మూడో అటెంప్ట్ లో 80.21మీటర్లు విసిరిన కిశోర్ 12వ స్థానంతో సరిపెట్టుకున్నాడు.

పారిస్ ఒలింపిక్స్ లో భారత్ ఇప్పటివరకు ఒక్క స్వర్ణం కానీ, రజతం కానీ చేజిక్కించుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో, నీరజ్ చోప్రా స్వర్ణం సాధించాలని, పారిస్ వేదికగా త్రివర్ణ పతకాన్ని ఎగురవేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# పారిస్ ఒలింపిక్స్.. సెమీఫైనల్లో వినేశ్ ఫోగట్

పారిస్ ఒలింపిక్స్‌లో భారత మహిళా రెజ్లర్ వినేశ్ ఫోగట్ అదరగొట్టింది. మహిళల 50 కేజీల ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో ఈ భారత రెజ్లర్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మంగళవారం(ఆగష్టు 06) జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఉక్రెయిన్ రెజ్లర్ ఒక్సానా లివాచ్‌ను 7 – 5 తేడాతో ఓడించి సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.

అంతకుముందు వినేశ్ పోగట్ 3–2తో జపాన్‌కు చెందిన యుయి సుసాకిని మట్టికరిపించి క్వార్టర్స్‌కు అర్హత సాదించింది. ఈ విభాగం ఫైనల్ ఇదే రోజు రాత్రి జరగనుంది. సెమీఫైనల్లో గబిజా డిలైట్ లేదా యుస్నీలిస్ లోపెజ్‌తో వినేశ్ ఫోగట్ తలపడనుంది. ఇదిలా ఉంటే, జావెలిన్ విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్ నీరజ్ చోప్రా ఫైనల్‌కు అర్హత సాధించాడు. మంగళవారం(ఆగష్టు 6) జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈ డిఫెండింగ్ ఒలింపిక్ ఛాంపియన్ మొదటి ప్రయత్నంలోనే బల్లాన్ని 89.34 మీటర్ల దూరం విసిరి ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నాడు.



# ధోని శిష్యుడిపై వేటు.. వన్డేల్లో యువ క్రికెటర్ అరంగ్రేటం!




'ఇంట్లో పులి.. వీధిలో పిల్లి..' ఈ నానుడి భారత క్రికెటర్, చెన్నై సూపర్ కింగ్స్ యువ ఆల్ రౌండర్ శివమ్ దూబేకు బాగా సరిపోతుంది. క్యాష్ రిచ్ లీగ్ ఐపీఎల్‌లో పరుగుల వరద పారించే ఈ వీరుడు.. దేశానికొచ్చేసరికి బ్యాట్ ఝుళిపించలేకపోతున్నాడు. బంతి బ్యాట్‌ను తగిలితే ఎక్కడ చేతులు నొప్పెడతాయో అన్నట్లుగా ఆడుతున్నాడు. అందునా, నిల్చొన్న చోట నుంచి కాలు కదిలించలేకపోతున్నాడు. తొలి వన్డేలో 25 పరుగులు చేసిన దూబే, రెండో వన్డేలో ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. నాలుగు బంతులాడి డకౌట్‌గా వెనుదిరిగాడు. అందునా, అతను ఔటైన తీరు విమర్శలకు దారి తీసింది. బంతి తన వైపు దూసుకొస్తుంటే, ఈ భారత ఆల్‌రౌండర్ కాలు కదిలించక పోవటం గమనార్హం. పోనీ, బౌలింగ్‌లో మెప్పించాడా అంటే అదీ లేదు. కేవలం రెండు ఓవర్లు బౌలింగ్ చేయగలిగాడు. దాంతో, లంకతో జరగబోయే ఆఖరి వన్డేలో అతనిపై వేటు పడనుందని సమాచారం.

**పరాగ్ అరంగ్రేటం**

లంక పర్యటనలో టీ20ల్లో ఎంట్రీ ఇచ్చిన రియాన్ పరాగ్.. బుధవారం జరగనున్న ఆఖరి వన్డేతో 50 ఓవర్ల ఫార్మాట్‌లోనూ అరంగ్రేటం చేయనున్నాడట. ఎలానూ దూబే బౌలింగ్‌లోనూ రాణించలేకపోతున్నాడు కనుక అతని స్థానంలో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ భారత తుది జట్టులో చోటు దక్కించుకోనున్నాడని సమాచారం. పరాగ్ బ్యాటింగ్‌లోనే, బౌలింగ్‌లోనూ సత్తా చాటగలడు. తన స్పిన్ అస్త్రంతో ప్రత్యర్థి బ్యాటర్లను పరుగులు చేయకుండా కట్టడి చేయగలడు. దాంతో, అతను ఎంట్రీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

మూడో వన్డేకు భారత జట్టు (అంచనా): రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్.

# ఏజెంట్ బ్యూటీ అక్కడా పరీక్షించుకుంటుందే!



కృతి సనన్ రాక్స్ పవర్ డ్రెస్సింగ్

'ఏజెంట్' చిత్రంతో సాక్షివైద్య హీరోయిన్ గా పరిచయమైన సంగతి తెలిసిందే. అమ్మడికి తొలి సినిమానే అతి పెద్ద డిజాస్టర్ అందించింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాలు సాధించిందో తెలిసిందే. రెండవ సినిమాతోనైనా కోలుకుంటుంది? అనుకుంటే అది 'ఏజెంట్' ని మించిన అట్టర్ ఫ్లాప్ చిత్రంగా నిలిచింది అదే 'గాండీవధారి అర్జున'. ఇది భారీ అంచనాల మధ్య యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన సినిమా ఏజెంట్ కి ఏమాత్రం తగ్గలేదు. ఆ రకంగా రెండవ సినిమా కూడా సాక్షికి పట్టపగలే చుక్కలు చూపించింది. అలాగని మూడవ ఛాన్స్ రాకపోలేదు. మాస్ రాజా రవితేజ ఆమెని ఆదుకోవడానికి దిగాడు .అనుదీప్ దర్శకత్వంలో రవితేజ ఓ సినిమా చేయడానికి రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని సితార ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తుంది. ఇందులో హీరోయిన్ గా ఆ భామని ఫైనల్ చేసినట్లు ప్రచారం సాగుతోంది. అయితే చేతిలో ఛాన్సులున్నప్పుడే పక్క భాషల్లో నైనా నిలదొక్కుకోవాలి అన్న కోణంలో అమ్మడిప్పుడు మాలీవుడ్ లో కూడా ఎంట్రీ ఇస్తుంది. 'హాల్' అనే సినిమాతో లాంచ్ అవుతున్నట్లు రివీల్ చేసింది. ఇందులో షేన్ నిగమ్ హీరోగా నటిస్తున్నాడు. ఇదొక మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ గా ప్రశాంత్ విజయ్ కుమార్ తెరకెక్కిస్తున్నారు. హీరో పాత్రకి ధీటుగా ఆమె రోల్ ఉంటుందని రివీల్ చేసింది. మరి మాలీవుడ్ తో పాటు పక్కనున్న శాండిల్ వుడ్..కోలీవుడ్ వైపు కూడా ఓ లుక్ వేస్తుందా? అన్నది చూడాలి. ఈలోగా రవితేజ తో చేసిన సినిమా రిలీజ్ అయి హిట్ అందుకుంటే? సాక్షికి టాలీవుడ్ లో అవకాశాలు వస్తాయి. అలా కానీ పక్షంలో రవితేజ చిత్రమే అమ్మడికి చివరి సినిమా అయినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఈ మధ్య కాలంలో ముంబైలో భామలంటే మలయాళం..కన్నడ భామలకే టాలీవుడ్ లో సక్సెస్ రేటు ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో దర్శక–నిర్మాతలు అక్కడ నుంచి దిగుమతి చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. అన్నట్లు సాక్షి మహారాష్ట్ర థానే నుంచి వచ్చిన నటి అన్న సంగతి తెలిసిందే.





పింక్‌విల్లా అవార్డ్స్‌లో మృణాల్ ఠాకూర్ స్టన్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com